LVPEI
So that all may see
LV Prasad Eye Institute

పత్రికా ప్రకటన

**రెటినోబ్లాస్టోమాపై అవగాహన కల్పించడానికి**

**మొట్టమొదటి వైటథాన్ నిర్వహిస్తున్న ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ**

*టీ-షర్ట్ ఆవిష్కరిస్తున్న వివిఎస్ లక్ష్మణ్, టాం మూడీ*

**హైదరాబాద్, మే 6, 2018:** మే 13-19 తేదీలలో పాటించబోతున్న ప్రపంచ రెటీనోబ్లాస్టోమా అవగాహనా వారాన్ని పురస్కరించుకుని పిల్లలలో కంటి కాన్సర్ (రెటీనోబ్లాస్టోమా) త్వరిత గుర్తింపుపట్ల అవగాహన పెంచడానికి ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ (ఎల్విపిఇఐ) తమ మొట్టమొదటి **"వైటథాన్" పరుగును మే 20వ** తేదీన నిర్వహిస్తున్నది. ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపిఎల్) సన్ రైజర్స్ హైదరాబాద్ జట్టులోని వివిఎస్ లక్ష్మణ్, టాం మూడీ వైటథాన్ టీ-షర్ట్ ఆవిష్కరిస్తున్నారు.

రెటీనోబ్లాస్టోమా సాధారణంగా (90%) 3 ఏళ్లలోపు పిల్లలను ప్రభావితం చేస్తున్నది. ప్రపంచంవ్యాప్తంగా పిల్లలలోని కంటి కాన్సర్ కేసులలో 25% భారతదేశంలో ఉన్నాయి. ప్రపంచవ్యాప్తంగా 50% కేసులు ఆలస్యంగా గుర్తించడం మరియు అసమగ్ర చికిత్సలవలన తమ ప్రాణాలు కోల్పోతున్నారు.

ఈ పరుగు ఉదయం 6 గంటలకు హైదరాబాద్ నెక్లెస్ రోడ్లోని పీపుల్స్ ప్లాజానుంచి ప్రారంభించబడుతుంది. వైటథాన్ ద్వారా సేకరించిన నిధులను రెటీనోబ్లాస్టోమాతో బాధపడుతున్న పేదపిల్లలకు ఉచిత చికిత్సనందించడానికి మరియు ఈ భయంకరమైన వ్యాధికి కొత్త చికిత్సలను అన్వేషించడానికి భవిష్యత్ పరిశోధనకై వనరులను అందించడానికి ఉపయోగించబడతాయి. ఈ కార్యక్రమానికి హైదరాబాద్లో సామాజిక పరుగుల మార్గదర్శకులైన హైదరాబాద్ రన్నర్స్ మద్దతునిస్తున్నారు.

**పరుగు విభాగాలు మరియు రిజిస్ట్రేషన్ రుసుము:**

- ✓ 3 కిమీ సరదా పరుగు – ₹ 400
- ✓ 5 కిమీ (సమయపరిమితి లేని పరుగు) – ₹ 500
- ✓ 5 కిమీ (సమయపరిమితి పరుగు) – ₹ 600
- ✓ 10 కిమీ (సమయపరిమితి పరుగు) – ₹ 750

నమోదుకై లాగ్-ఆన్ అవండి: https://www.ifinish.in/event_details/WHITATHON_2018

అవగాహననుకలిగించడానికి కృషిచేస్తున్న **డా స్వాతి కలికి (ఆక్యులర్ ఆంకాలజిస్ట్ మరియు హెడ్-ఆపరేషస్ ఐసైట్ యూనివర్సల్ ఇన్స్టిట్యూట్ ఫర్ ఐ కాన్సర్, ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ)** “భారతదేశం మరియు ప్రపంచమంతటా ప్రతిరోజు నలుగురు పిల్లలలో కంటి కాన్సర్ నిర్ధారణ అవుతున్నది. రెటినోబ్లాస్టోమా ఉన్న పిల్లలలో 50% ఆలస్యంగా గుర్తించడంవలన మరణిస్తున్నారు. కంటి కాన్సర్ ఉన్న ఏ బిడ్డా అనవసరంగా మరణించకుండా, మన పిల్లలందరూ కంటి మరియు దృష్టి పరిరక్షణకు మెరుగైన అవకాశాలు పొందడానికి వ్యాధిని త్వరితంగా గుర్తించవలసిన ఆవశ్యకతపట్ల అవగాహనను కల్పించడం చాలా కీలకమైనది” అన్నారు.

ప్రపంచమంతటా ప్రతి సంవత్సరమూ 8000కు పైగా, అందులో భారతదేశంలో 1000కి పైగా కొత్త కంటి కాన్సర్ కేసులు గుర్తించబడుతున్నాయి. ఎల్విపిఇఐ ప్రతి సంవత్సరమూ 150 నుంచి 200 కేసులకు చికిత్సనందిస్తున్నది. ఇందులో 5 నుంచి 10% తీవ్రదశలో ఉంటున్నాయి. కణితిని త్వరగా గుర్తిస్తే రెటినోబ్లాస్టోమాకు చికిత్స చేయవచ్చు. త్వరిత రోగనిర్ధారణవలన కెమోథెరపీ మరియు ఫోకల్ చికిత్సద్వారా కంటిని, తద్వారా జీవితాన్ని, కంటిని మరియు బిడ్డ దృష్టిని రక్షించవచ్చు. గత దశాబ్దం పైన కాలంలో ఎల్విపిఇఐ 1500కు పైగా రెటినోబ్లాస్టోమా కంటి కాన్సరున్న రోగులకు చికిత్స చేసింది. అందులో అధికులు 5 ఏళ్లలోపు పిల్లలు, 60% మందికి ఉచిత చికిత్స ఇవ్వబడింది.

వ్యాధి సంభవత ప్రతి 18,000 జననాలలో 1 అనికూడా డా స్వాతి కలికి తెలియజేసారు. తప్పనిసరి పీడియాట్రిక్ పరీక్షలలో సవివరమైన కంటి పరీక్షలను భాగం చేయవలసిన సమయం వచ్చింది. ఇన్ఫెక్షన్ అని తేలికగా కొట్టివేయగల లక్షణాలగురించి తల్లితండ్రులను మరియు వైద్యులను అప్రమత్తం చేయాలి. ఈ ప్రాణాంతకమైన వ్యాధిగురించి తల్లితండ్రులలో అవగాహనను పెంచవలసిన అవసరం ఎంతైనా ఉన్నది.

## ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ

ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ (ఎల్విపిఇఐ) 1987 సంవత్సరం హైదరాబాద్ లో ఒక లాభాపేక్ష లేని, ప్రభుత్వేతర, సామాజిక దృక్పధమున్న సమగ్ర నేత్ర సంరక్షణా సంస్థగా స్థాపించబడింది. ఎల్విపిఇఐ రెండు ట్రస్టుల ద్వారా నిర్వహించబడుతున్నది – ది హైదరాబాద్ ఐ ఇన్స్టిట్యూట్ మరియు ది హైదరాబాద్ ఐ రిసెర్చి ఫౌండేషన్. సంస్థ అంధత్వ నివారణకై ప్రపంచ ఆరోగ్య సంస్థ సహకార కేంద్రం మరియు విజన్ 2020: ది రైట్ టు సైట్ కార్యక్రమానికి ఒక అంతర్జాతీయ వనరుల కేంద్రం. తన కార్యనిర్వహణకై ఎల్విపిఇఐకి పది క్రియాశీల విభాగాలున్నాయి – వైద్య సేవలు; విద్య; పరిశోధన; దృష్టి పునరావాసం; గ్రామీణ మరియు సామాజిక నేత్ర ఆరోగ్యం; నేత్రనిధి; అనుకూలవాదన మరియు విధాన ప్రణాళిక; సామర్ధ్య నిర్మాణం; ఆవిష్కరణ మరియు ఉత్పాదన అభివృద్ధి.

ఎల్విపిఇఐ నేత్ర సంరక్షణా వ్యవస్థ పిరమిడ్ నమూనాలో తెలంగాణా, ఆంధ్రప్రదేశ్, ఒడిషా మరియు కర్ణాటక రాష్ట్రాలలోని మారుమూల గ్రామీణ ప్రాంతాలను ఆవరిస్తూ ప్రస్తుతం హైదరాబాద్లో ఒక అత్యుత్తమ శ్రేణి కేంద్రం; భుబనేశ్వర్, విశాఖపట్నం మరియు విజయవాడలలో 3 తృతీయశ్రేణి కేంద్రాలు; 18 ద్వితీయశ్రేణి కేంద్రాలు; మరియు 171 దృష్టి కేంద్రాలున్నాయి. మరిన్ని వివరాలకు, సంస్థ వెబ్-సైట్ www.lvpei.org చూడండి.

LV Prasad Eye Institute

**మరింత సమాచారానికి సంప్రదించండి:**

**డా శ్రీదేవి యడవల్లి**

హెడ్-కమ్యూనికేషన్స్ అండ్ కార్పొరేట్ రిలేషన్స్

ఫోన్: +91 040 23547254, +91 040 30612371, ఈ-మెయిల్: ysreedevi@lvpei.org